లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న కడియం శ్రీహరి

రైతు సంక్షేమమే సర్కారు ధ్యేయం

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

రఘునాథపల్లి, జూలై 19: రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల్లో ఎంపి కైన 160 మంది లబ్దిదారులకు రూ. కోటి 60 లక్షల 18 వేల 560 విలువైన చెక్కులను మండల కేంద్రంలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పంపిణీ చేశారు. సీఎంఆర్ఎఫ్‌లో 22 మందికి రూ.5 లక్షల 23వేల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథ కాలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. రాష్ట్రం లోని రైతుల కోసం తొలివిడుతలో రూ.లక్షలోపు పంట రుణాలను మాఫీ చేసిందన్నారు. రూ.2 లక్షల లోపు రుణాలున్న రైతులకు ఆగస్టు చివరి వరకు మాఫీ చేస్తుందన్నారు. కేంద్రంలో ప్రధానిగా నరేంద్రమోదీ మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టినా ఏనాడు రైతు సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. పారిశ్రామికవేత్తలకు, కార్పొరేట్ సంస్థలకు, బడా వ్యాపారులకు వేలాది కోట్ల రుణాలను మాఫీ చేస్తూ వారికి అనుకూ లంగా వ్యవహరిస్తున్నారని శ్రీహరి ఎద్దేవా చేశారు. వరంగల్ రైతు డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ. 2 లక్షలలోపు పంట రుణాలు మాఫీ చేస్తామని రా హుల్‌గాంధీ ఇచ్చిన హామీని సీఎం రేవంత్‌రెడ్డి నెరవేర్చారని అన్నారు. రఘునాథపల్లి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధే చేయడమే ధ్యేయమని వివరించారు. ఈ కార్యక్ర మంలో ఆర్‌డీవో కొంరయ్య, తహసీల్దార్ యుగేందర్, మాజీ ఎంపీపీ మేకల వరలక్ష్మి, మాజీ జడ్పీటీసీలు మారుజోడు రాంబాబు, అజయ్, నాయకులు పోకల శివకుమార్, గాదె రమేశ్, నామాల బుచ్చయ్య, చెంచు రమేశ్, లోనె శ్రవణ్ పాల్గొన్నారు.

నవాబుపేటలో హైవేపై రాస్తారోకో చేస్తున్న రైతులు

పశువుల విక్రయాన్ని అడ్డుకోవడంపై ఆందోళన

బీజేపీ వైఖరికి నిరసనగా నవాబుపేటలో రైతుల రాస్తారోకో

లింగాలఘనపురం, జూలై 19 : కోర్టు ద్వారా ఉత్తర్వులు తెచ్చి పశువులను సంతలో విక్రయిస్తుంటే బీజేపీ నాయకులు అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ పలువురు రైతులు మండలంలోని నవాబుపేటలో నిరసన తెలిపారు. శుక్రవారం అంగడి జరుగుతున్న క్రమంలో పలువురు రైతులు జనగామ-సూర్యాపేట హైవేపై కొదిసేపు రాస్తారోకో నిర్వ హించారు. ఈసందర్భంగా పలువురు రైతులు, పశువుల వ్యాపారులు మాట్లాడుతూ సంతలో పశువులను విక్రయిస్తుంటే బీజేపీ నాయకులు, కార్యకర్తలు అడ్డుకుంటున్నా రని తెలిపారు. మరోవైపు పశువులను గోశాలకు తరలిస్తున్నారని వివరించారు. వ్యవ సాయ అవసరాలకు, పిల్లల చదువుల కోసం, పశువులను పోషించలేని స్థితిలో వాటిని విక్రయిస్తున్నామని తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ తమ పరిస్థితిని అర్థం చేసుకుని రైతులను ఆదుకోవాలన్నారు. అనంతరం పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆందోళన చేస్తున్న వారిని ఠాణాకు తరలించి వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు.

హామీలను ప్రభుత్వం అమలు చేయాలి : యూటీఎఫ్

రఘునాథపల్లి, జూలై 19 : ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు డిమాండ్ చేశారు. ఇటీవల పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు శుక్రవారం మండల కేంద్రంలో అభినందన సభ నిర్వహించారు. నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏడాదిన్నరగా ఉపాధ్యా యుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ కోసం ఎదురుచూస్తున్న తరుణంలో ఎట్టకేలకు సర్కారు చర్యలు తీసుకోవడం అభినందనీమన్నారు. పీఆర్సీ నివేదికను అమలు చేయా లని, పెండింగులోని బిల్లులను తక్షణమే చెల్లించాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కార్యదర్శి శ్రీహరి, యాదవరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి జంపయ్య, ఇన్నారెడ్డి, పవన్, రాజేందర్, కమలాకర్, కనకయ్య పాల్గొన్నారు.

ఆర్ఎంపీలకు సర్కారు గుర్తింపు హర్షణీయం

బచ్చన్నపేట, జూలై 19 : ఆర్ఎంపీలకు సర్కారు గుర్తింపు ఇవ్వడంలో భాగంగా వారికి సర్టిఫికెట్లు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించడం హర్షణీయమని ఆర్ఎంపీల సంఘం నాయకులు తెలిపారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి శుక్రవారం వారు పాలాభిషేకం చేశారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, సభ్యులు కృష్ణ, రమేశ్,ఉమాకాంతం మాట్లా డుతూ తమ సేవలను గుర్తించిన రేవంత్‌రెడ్డికి రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్ర మంలో జనార్దన్, రమేశ్, చక్రపాణి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, **KORRA RAJESHWARI** (New Name), previously called **KORRA VEDA SRI** (Old Name), R/o. H.No. 3-13, Pegadapally Village, Mahamutharam Mandal, Jayashankar Bhupalpally District- 505503, T.S., India. and solemnly declare.

OLD AGE HOME
★ఒంటిగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325766

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565
MAHABUBABAD
9182777557

రేవంత్‌రెడ్డితో అర్చక ఉద్యోగుల జేఏసీ కన్వీనర్ డీవీఆర్ శర్మ

సమస్యల పరిష్కారానికి సీఎం హామీ

పాలకుర్తి, జూలై 19: దేవాదాయ, ధర్మాదాయశాఖ అర్చక, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా నని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చా రని అర్చక, ఉద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీ నర్ డీవీఆర్ శర్మ, జనరల్ సెక్రటరీ అనంద్‌శర్మ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సోమేశ్వరలక్ష్మీనర్సింహ స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందిం చి ఆశీర్వచనాలు అందించారు. వా రు మాట్లాడుతూ తెలంగాణలో అర్చ కులను బదిలీ చేయొద్దని కోరారు. ఆలయ భూముల రక్షణకు రాష్ట్ర స్థా యిలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయా లని వారు కోరారు. అర్చక ఉద్యోగు లకు సైతం హెల్త్ కార్డులు అందించా లని విజ్ఞప్తి చేశారు.

బీజేపి మండల ప్రధాన కార్యదర్శిగా విష్ణు

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 19 : బీజేపి మండల ప్రధాన కార్యదర్శిగా శివునిపల్లి మాజీ సర్పంచ్ బూర్ల విష్ణును నియమించినట్లు మండల అధ్యక్షుడు సట్ల వెంకటరమణ గౌడ్ తెలిపారు. నియామక పత్రాన్ని శుక్ర వారం అందించారు. కార్యక్రమంలో రడపాక ప్రదీప్, శరత్, రజిత, గోనేల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచాలి

- విద్యార్థులకు మెరుగైన బోధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలి
- కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా

పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా

కొడకండ్ల, జూలై 19 : ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలున్నందున విద్యార్థుల అడ్మిషన్లు పెంచేలా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయు లు కృషి చేయాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. శుక్రవారం మండలంలోని పాఖాల లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలతో పాటు, మండల కేంద్రంలోని టీఎస్ఆర్ఎస్ గురుకుల పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తహసీ ల్దార్ కార్యాలయం,అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. పాఠశాలల్లో విద్యార్థులతో మాట్లాడి సమ స్యలు తెలుసుకున్నారు. పౌష్టికాహారం కోసం అందించే కోడిగుడ్లను పరిశీలించి వేయింగ్ మిషన్‌తో చిన్నారుల ఎదుగుదలను పరిశీలించారు. పాఠశాలల్లో కలెక్టర్ షేక్‌రి జ్వాన్‌బాషా మాట్లాడుతూ విద్యార్థులకు వ్యక్తిగత పరిశు భ్రతపై అవగాహన కల్పించాలన్నారు. వానకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. పీహెచ్‌సీలో రికార్డు లను పరిశీలించి అధికారుల పనితీరు మెరుగు పరుచు కోవాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవ న్నారు. తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన సంద ర్భంగా రెవిన్యూ అధికారులు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించామని, కొత్తగా 13 మాత్రమే వచ్చాయని కలెక్టర్‌కు వివరించగా, వాటిని కూడా పరిష్కరించాలని షేక్‌రిజ్వాన్‌బాషా కోరారు. పాఖాలలోని ప్రాథమిక పాఠశాలలో వన మహోత్స వాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటారు. ఈ కార్య క్రమంలో డీఈవో రాము, నోడల్ అధి కారి గ్రేస్ కేజియా రాణి, తహసీల్దార్ అంజయ్య, టీఎస్ఆర్ఎస్ గురుకుల ప్రిన్సి పాల్ తమ్మి దిలీప్‌కుమార్, కృష్ణకుమార్, డాక్టర్లు సుధీర్, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలి

బచ్చన్నపేట : మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో కిచెన్‌గార్డెన్ ఏర్పా టు చేయాలని ఐసీడీఎస్ జన గామ సీడీపీవో రమాదేవి సూచించారు. శుక్ర వారం మండల కేంద్రంలోని బోడిగం వనజ అంగన్‌వాడీ కేంద్రంలో ఆమె కిచెన్ గార్డెన్‌ను పరిశీలించారు. రమాదేవి మాట్లాడుతూ చిన్నా రులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలన్నారు. ఈ నేపథ్యంలో అంగన్ వాడీ కేంద్రాల్లో కూరగాయలు పండించేందుకు కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేయాలన్నారు. చిన్నా రులు, గర్భిణులకు ఆకు కూరలు, పౌష్టికా హారం అందించేందుకు టీచర్లు కృషి చేయాల న్నారు. కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరికి ఆరో గ్యలక్ష్మి, ఫ్రీ స్కూల్ నిర్వాహణపై వివరించా లని ఆమె సూచించారు. పిల్లల హాజరు శాతం మరింత పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ మనో హర, అంగన్‌వాడీ టీచర్లు వనజ, లక్ష్మి, కవిత, జ్యోతి, బాలమణి, రజిని, విజయ, కౌసల్య పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో కిచెన్‌గార్డెన్‌ను పరిశీలిస్తున్న రమాదేవి

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

తిమ్మంపేట పాఠశాలలో మొక్కలు నాటుతున్న మహిపాల్‌రెడ్డి

జఫర్‌గఢ్, జూలై 19 : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ టీఎస్ నిరంతరం కృషి చేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని తిమ్మం పేట, కూనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో సంఘం సభ్యత్వ నమోదుకు ఆయన ముఖ్య అతి థిగా హాజరై మాట్లాడారు. కోర్టు కేసులున్నప్పటికీ తమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలు ఇప్పించామన్నారు. ఏళ్లతరబడి పెండింగ్ లో ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని మహిపాల్‌రెడ్డి తెలిపారు. అనంతరం సంఘం బాధ్యు లతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు సీతారా మయ్య, ప్రధాన కార్యదర్శి సురేశ్‌రెడ్డి, అసోసియేట్ అధ్య క్షుడు సదానందం, సుధాకర్, సోమయ్య, పెద్దిరెడ్డి, శ్రీధ ర్‌రెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పీఆ ర్‌టీయూ టీఎస్ నిరంతరం కృషి చేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కొల్ల మహిపాల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్య దర్శి నూకల ఎల్లారెడ్డి తెలిపారు. శుక్రవారం మండలం లోని గూడూరు జడ్పీ హైస్కూల్‌లో సంఘం సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బైకాని వెంకన్న ,ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు తీగల శ్రీని వాస్, మహిళా ఉపాధ్యక్షురాలు ప్రవీణ, సూర్యప్రకాశ్, ఇమామ్‌అలీ, రాజేంద్రప్రసాద్, ఏకాంబరం, మురళి, సురేశ్, మనోహర్ పాల్గొన్నారు.

కట్టెకోత మిషన్‌లో పడి చేతికి తీవ్ర గాయాలు

నర్మెట, జూలై 19 : ప్రమాదవశాత్తు కట్టెకోత మిషన్‌లో పడిన ఓ వ్యక్తి ఎడమచేయి నుజ్జునుజ్జ యిన ఘటన మండల కేంద్రంలో శుక్రవారం జరి గింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జన గామకు చెందిన డీ శ్రీరాములు స్థానిక కట్టె కోతమి షన్ వద్దకు రోజూ పనికి వస్తుంటాడు. శుక్రవారం పనుల్లో ఉండగా ప్రమాదవశాత్తు ఎడమ చేయికి రంపం తగిలి తీవ్ర గాయమైంది. బాధితుడిని వెంట నే 108 వాహనంలో జనగామలోని దవాఖానకు తరలించినట్లు ఈఎంటీ బిల్ల రాజు, పైలట్ యాక య్య తెలిపారు.

చేతికి తీవ్ర గాయాలతో శ్రీరాములు

నర్మెట మండలంలో 85 వేల మొక్కలు నాటాలి

అడిషనల్ డీఆర్‌డీవో చంద్రశేఖర్

నర్మెటలో సామాజిక తనిఖీలో వివరాలు వెల్లడిస్తున్న డీఆర్‌పీలు

నర్మెట, జూలై 19 : మండలంలో 85 వేల మొక్కలు నాటి సంరక్షించాలని అడిషనల్ డీఆర్‌డీవో చంద్రశేఖర్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 15వ విడుత సామాజిక తనిఖీ ప్రజావేదికను ఎంపీడీవో అరవింద్‌చౌదరి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. మండ లంలోని 17 గ్రామ పంచాయతీల్లో 564 పనులు చేశామని చంద్రశేఖర్ వివరించారు. ఇందుకు రూ.3,01,22,859 కూలీలకు చెల్లించామని, రూ.41,47,679 మెటీరియల్‌కు ఖర్చు చేశామనన్నారు. గ్రామాల్లో నిర్వహించిన సోషల్ అడిట్ నివేదికను మండల ప్రజావేదికలో ఎస్ఆర్‌పీ, డీఆర్‌పీలు చదివి వినిపించారు. ఆగాపేటలో మస్టర్ నిర్వహణ సరిగా లేదని, కొలతల్లో తేడాలున్నాయని వెల్లడించారు. గ్రామాల వారీగా ఈజీఎస్ ఎఫ్ఏలు, టీఏలు, ఈసీ, పంచాయతీ కార్యదర్శులకు మొత్తం రూ.40,770 జరి మానా విధించారు. ఇందులో ఆగాపేట టీఏకు రూ.2000, ఎఫ్ఏకు రూ959, అమ్మాపురం టీఏకు రూ.1000, బొమ్మకూర్ టీఏకు రూ.8353, పంచా యతీ కార్యదర్శికి రూ.500, ఏఫ్ఏకు రూ.500, దొంగ చెలిమెతండా ఎఫ్ఏకు రూ.1636, గుంటూరుపల్లి టీఏకు రూ.978, పంచాయతీ కార్యదర్శికి రూ.2000, ఈసీకి రూ.978, హన్మంతాపూర్ ఈసీకి రూ.1198, టీఏకు రూ.1432, ఇప్పలగడ్డ పంచాయతీ కార్యద ర్శికి రూ.1162, ఎఫ్ఏకు రూ.168, ఇసుకబాయి తండా పంచాయతీ కార్యదర్శికి రూ.702, ఎఫ్ఏకు రూ.85, కన్నెబోయినగూడెం టీఏకు రూ.668, పంచాయతీ కార్యదర్శికి రూ.473, మచ్చుపహాడ్ పంచాయతీ కార్యదర్శికి రూ.674, ఎఫ్ఏకు రూ.349, మల్కపేట టీఏకు రూ.1502, మాన్‌సింగ్ తండా పంచాయతీ సెక్రటరీకి రూ.54, ఎఫ్ఏకు రూ.53, నర్మెట ఈసీకి రూ.1733, టీఏకు రూ.4978, సూర్యబండతండా టీఏకు రూ.1282, పంచాయతీ సెక్రటరీకి రూ.1305, ఏఫ్ఏకు రూ.500, తాళ్లతండా టీఏకు రూ.348, పంచాయతీ కార్యదర్శికి 1657, ఎఫ్ఏకు రూ.1543 జరిమానా విధించారు. వెల్దండ, గండిరామవరంలో జరిమానాలు విధించలేదు. ఈ కార్యక్రమంలో అంబుడ్స్‌మెన్ గాదె పాక రాజు, డీవీవో నాగేశ్వర్‌రావు, ఏడీవీవో సంధ్య, ఏపీవో రమాదేవి, ఈసీ లింగయ్య, ఎస్ఆర్‌పీ రాజు పాల్గొన్నారు.

జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలి : బీఆర్ఎస్

ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న నాయకులు

రఘునాథపల్లి, జూలై 19: నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల ఉద్యోగాల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేశ్‌యాదవ్ డిమాండ్ చేశారు. హైదరాబా ద్‌లో నిర్వహించే నిరుద్యోగుల ఆందోళనకు శుక్ర వారం మండలం నుంచి వెళ్తున్న వారిని పోలీ సులు అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రమేశ్‌యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారం లోకి వస్తే రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడ దల చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని నిరుద్యో గులు డిమాండ్ చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నదని విమర్శించారు. అరెస్టులకు నిరు ద్యోగులు, బీఆర్ఎస్ భయపడదని, సమస్యలు పరిష్క రించే వరకూ పోరాటం చేస్తామన్నారు. అరెస్టయిన వారి లో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు దుబ్బాక హరీ శ్‌గౌడ్, బీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీధర్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కందుకూరి రాజు, కందుకూరి నరేశ్, నాయకులు మహేందర్‌రెడ్డి, ద్వావర రాజు కుమార్, కంచనపల్లి మాజీ ఎంపీటీసీ గవ్వగాని నాగేశ్వర్‌రావు, వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ శివ రాత్రి రాజు కుమార్, ఎడ్ల దుర్గాప్రసాద్, యూత్ అధ్య క్షుడు మేడ అశోక్, గన్నోజ్ మధు పాల్గొన్నారు.

ఆటోలకు స్టిక్కర్లు అంటిస్తున్న సీఐ, ఎస్సై

ప్రయాణికులకు ఇబ్బంది కలిగించొద్దు : సీఐ

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 19 : ఆటోల ద్వారా ప్రజలు, ప్రయాణికులకు ఇబ్బంది కలుగకుండా చూడాలని సీఐ ముస్కరాజు ఆటోడ్రైవర్లకు సూచిం చారు. శుక్రవారం మండలంలోని శివునిపల్లిలో ఆటో యూనియన్ మండల అధ్యక్షుడు మధుమో హన్ ఆధ్వర్యంలో ఎస్సై నాగరాజుతో కలిసి ఆటో లకు సీరియల్ నంబర్లతో కూడిన స్టిక్కర్లను అంటిం చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఆటోలో కెపాసిటికీ మించి ప్రయాణికులను తీసుకెళ్లొద్ద న్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేసుకున్న అడ్డాల వద్దనే ఆటోలను నిలపాలని, ఎక్కడ పడితే అక్కడ ఉంచొ ద్దన్నారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్‌తోపాటు వాహనానికి సంబంధించిన ధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపొద్దని, అత్యవసర సమయంలో స్టిక్కర్‌పై ఉన్న ఫోన్ నంబర్లుకు సమాచారం అందించాలని సీఐ మస్క రాజు కోరారు.

రూ.85 వేల విలువైన గుట్కా ప్యాకెట్లు సీజ్

పలు మండలాల్లో పోలీసుల తనిఖీలు

తరిగొప్పులలో పాన్‌షాపును తనిఖీ చేస్తున్న ఎస్సై శ్వేత

లింగాలఘనపురం, జూలై 19 : పోలీసుల తని ఖీల్లో రూ.84,500 విలువైన గుట్కా ప్యాకెట్లను సీజ్ చేశారు. దీనికి సంబంధించిన వివరాలను శుక్రవారం ఎస్సై చింత రాజు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కుందారం మూల మలుపు లోని దుకాణంలో తనిఖీ చేయగా గుట్కా ప్యాకెట్లు లభించాయి. నిందితుడు మహేశ్ ఇచ్చిన సమాచా రంతో జనగామలోని మహ్మద్ యాకూబ్ పాషా దుకా ణంలో సోదా చేయగా రూ.84,500 విలువైన గుట్కా ప్యాకెట్లు లభించాయని ఎస్సై తెలిపారు. నిందితులను అరెస్టు చేసి కేసు నమోదు చేశామని ఆయన పేర్కొన్నారు.

తరిగొప్పులలో..

తరిగొప్పుల : మండల కేంద్రంలోని బానోత్ అనిల్‌కు చెందిన పాన్‌షాప్‌లో నిషేధిత గుట్కా ప్యాకెట్లను పట్టుకు న్నట్లు ఎస్సై శ్వేత తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా రూ.2,200 విలువ చేసే గుట్కా ప్యాకెట్లు లభించాయని వివరించారు. అనిల్‌పై కేసు నమోదు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. నిషేధిత గు ట్కాలను ఎవరైనా విక్రయిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : నిషేధిత గుట్కాలు, గంజాయి, పొగా కు ఉత్పత్తులు విక్రయిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని ఎస్సై దూదిమెట్ల నరేశ్‌యాదవ్ హెచ్చరించారు. మండలం లోని భాంజీపేటలోని కిరాణ, పాన్‌షాపులను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తల్లిదండ్రులు పిల్లల ప్రత్యేక శ్రద్ధ తీసుకోని వారి నడవడిని గమనించాలన్నారు. యువకులు వ్యవసనాలకు అలవాటుపడొద్దన్నారు. గుట్కాలు విక్రయిస్తే ఎంతవారి కైనా శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

జఫర్‌గఢ్, జూలై 19 : మండలంలోని ఒబులా పూర్‌కు చెందిన మొగులగాని వజ్రమ్మ శుక్రవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ప్యాక్స్ చైర్మన్ తీగల కర్ణాకర్‌రావు శుక్రవారం మృతదేహాన్ని సందర్శించి నివాళుర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. దహన సంస్కారాల కోసం రూ. 5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుమార్, వాంకు డోత్ పెద్ద శంకర్, లక్ష్మయ్య, అనిల్ కుమార్, శివయ్య, దయాకర్, యాదయ్య, దర్గయ్య, అశోక్, సాంబరాజు పాల్గొన్నారు.

అవార్డులు స్వీకరించిన నరేశ్‌కుమార్, భాస్కర్‌రెడ్డి

వాస్విక్ ఫౌండేషన్ ప్రతినిధులకు అవార్డులు

బచ్చన్నపేట, జూలై 19 : మండలంలోని కట్కూర్, లక్ష్మాపూర్‌కు చెందిన వాస్విక్ ఫౌండేషన్ ప్రతినిధులు శుక్రవారం ఢిల్లీలో ఇన్‌స్పె యిర్ యూత్ ఆఫ్ ఇండియా అవార్డులు అందుకున్నారు. ఫౌండేషన్ ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లో సామాజిక సేవలు అందిస్తున్న ఫౌండే షన్ చైర్మన్ నిడిగొండ నరేశ్‌కుమార్, వైస్‌చైర్మన్ నూకల భాస్కర్‌రెడ్డి, సభ్యులు ఉప్పలంచి హేమంత్ ఈ అవార్డులు అందుకున్నారు. ఢిల్లీకి చెందిన నేషనల్ హ్యూమన్ వెల్ఫేర్ కౌన్సిల్ సంస్థ ఆవార్డులు అందిం చడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. నరేశ్‌కుమార్, భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ దేశ పౌరులుగా ప్రతి ఒక్కరూ సామాజిక సేవలో ముం దుండాలని పిలుపు ఇచ్చారు. జాతీయ స్థాయిలో అవార్డు రావడంతో తన గ్రామానికి, మండలానికి మంచి పేరు వచ్చిందన్నారు.

లింగాలఘనపురంలో మాట్లాడుతున్న డీఆర్‌డీవో మెగలప్ప

మహిళా సంఘాల పనితీరు బేష్ : డీఆర్డీవో

లింగాలఘనపురం, జూలై 19 : మండలంలోని మహిళా సంఘాల పనితీరు బాగుందని డీఆర్డీవో మొగులప్ప తెలిపారు. మండలంలోని శుభాంజలి మహిళా సమాఖ్యను ఏపీ ఎంఎస్ అధ్వర్యంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, గుజరాత్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల అధి కార బృందం సందర్శించింది. సంఘాల ఆర్థిక లావాదేవీల నిర్వా హణ, ఆదాయం, అభివృద్ధి వివరాలు, మహిళా సంఘాలు చేపట్టిన వివిధ కార్యక్రమాలను అడిగి తెలుసుకుని సంతృప్తి చెందారని మొగి లప్ప చెప్పారు. ఏపీఎంఎస్ అధికారి శ్రీనివాస్, ఏపీఎం శంకరయ్య, మండల సమాఖ్య అధ్యక్షులు పద్మ, ఆయా రాష్ట్రాల అధికారులు రా జేశ్, పరమేశ్‌కుమార్, కుమారి, సీసీలు శ్రీకాంత్‌రెడ్డి, వెంకట్, శ్రీమత, మ